విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాషపై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
సోమవారం 02 - 11 - 2024

# ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో భారీ అవగాహన ర్యాలీ

అనంతపురం, డిసెంబర్ 1 (అనంత ప్రభ
ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో భారీ అవగాహన ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీ ని అనంతపురం పార్లమెంట్ సభ్యులు శ్రీ అంబిక లక్ష్మీనారాయణ గారు మరియు జిల్లా పరిషత్ చైర్పర్సన్ బోయ గిరిజమ్మ గారు ,సంయుక్తంగా పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ ఆర్ట్స్ కాలేజ్ నుండి ప్రారంభమై టవర్ క్లాక్, సుభాష్ రోడ్డు మీదుగా సాగి సప్తగిరి సర్కిల్ కు చేరుకుంది ఈ ర్యాలీలో వందల మంది పాల్గొన్నారు అనంతరం సప్తగిరి సర్కిల్ లో మానవహారంగా ఏర్పడి హెచ్ఐవి నియంత్రణకు పాటుబడతామని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు శ్రీ అంబికా లక్ష్మీనారాయణ గారు మాట్లాడుతూ ప్రతి ఒక్క పౌరుడు హెచ్ఐవి పట్ల అవగాహన కలిగి ఉండేలా చూడాలని ప్రస్తుతం హెచ్ఐవి జిల్లాలో తగ్గుముఖం పట్టిందని , హెచ్ఐవి పూర్తిగా నిర్మూలించడానికి వైద్య ఆరోగ్యశాఖ తోపాటు మిగతా అన్ని శాఖలు మరియు స్వచ్ఛంద సంస్థలు కృషి చేయాలని కోరారు.

అలాగే జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా ఈ బి దేవి మాట్లాడుతూ డిసెంబర్ ఒకటో తేదీ నాడు ప్రపంచవ్యాప్తంగా ఎయిడ్స్ దినం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందని, హెచ్ఐవి పట్ల ప్రజలందరికీ అవగాహన కలిగించేందుకు, హెచ్ఐవి తో ప్రభావితమైన కుటుంబాలకు బాసటగా నిలిచేందుకు ప్రపంచ ఎయిడ్స్ దినం ఉపకరిస్తుందని తెలిపారు.

ఈ సంవత్సరం'హక్కుల మార్గాన్ని అనుసరించండి–నా ఆరోగ్యం నా హక్కు'అని నినాదంతో ప్రపంచ ఎయిడ్స్ దినాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు.

ఉమ్మడి అనంతపురం జిల్లాకు నాలుగు రాష్ట్ర స్థాయి అవార్డులు:
ప్రపంచ ఎయిడ్స్ దినం 2024 సందర్భంగా రాష్ట్ర స్థాయిలో ఉమ్మడి అనంతపురం జిల్లాకు నాలుగు అవార్డు లు లభించాయని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి తెలిపారు అందులో

1. పరీక్షల నిర్వహణ విభాగంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి, ఐసీటీసీ, అనంతపురం
2. హెచ్ఐవి వ్యక్తులకు ఉత్తమ సేవలు గాను ఏ ఆర్ టి సెంటర్, అనంతపురం
3. తల్లి నుంచి బిడ్డకు హెచ్ఐవి సంక్రమించకుండా తీసుకునే చర్యలకు గాను ఆర్డిటి ఆసుపత్రి, బత్తలపల్లి




4. రక్త సేకరణ మరియు అత్యధిక స్వచ్ఛంద రక్తదాన శిబిరాలు నిర్వహించినందుకు గాను రక్త నిధి హిందూపూర్ రాష్ట్రస్థాయిలో అవార్డులు తీసుకోవడం జరిగింది.

ఈ ర్యాలీలో డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయభాస్కర్ రెడ్డి, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారిని శ్రీమతి అనుపమ జేమ్స్, , , డిస్టిక్ న్యూక్లియస్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గంగాధర్ రెడ్డి ,జిల్లా సూపర్వైజర్ జీవీ రమణ, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సుజాత,ఎన్సిడి సిడి ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. నారాయణస్వామి ,డి ఎంఓ ఓబులు ఐసిడిఎస్ పిడి శ్రీదేవి ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ పద్మశ్రీ, ఆర్ఆర్సి కోఆర్డినేటర్ శ్రీ గిరిధర్, అనంత నెట్వర్క్ ప్రెసిడెంట్ శ్రీ వీరాంజనేయులు, రామకృష్ణారెడ్డి, డాక్టర్ సత్యనారాయణ, డెమో త్యాగరాజ్, డిప్యూటీ హెచ్ ఈ ఓ గంగాధర్, రిడ్స్ క్రిష్టప్ప, హెచ్ఈఓ సత్యనారాయణ, పీఎంఓ నాగన్న, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సిబ్బంది మురళి , నారాయణస్వామి, ఎన్ సి సి ,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు, హెచ్ఐవి ఫెసిలిటీస్ సిబ్బంది, రైడ్స్ సిబ్బంది, అనంత నెట్వర్క్ ఆ ఫాస్ట్ సిబ్బంది, లింక్ వర్కర్స్, ఎన్ వై కే, ఆర్ఆర్సి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, గాయత్రీ చారిటబుల్ ట్రస్ట్ మల్లేసు ,స్థానిక ఆర్ట్స్ కాలేజ్ విద్యార్థులు, ఎస్ ఎస్ బి ఎన్ కాలేజ్ విద్యార్థులు, వివిధ నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు పాల్గొన్నారు

ర్యాలీ అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయ సమావేశ భవనంలో ఉత్తమ సేవలు అందించిన హెచ్ఐవి కేంద్రాలకు ప్రశంసా పత్రాలు, మెమొంటోలు అందజేయడం జరిగింది

## ఉరవకొండ షిర్డీసాయి దేవాలయంలో జరిగిన చోరీ కేసు ఛేదింపు



ఉరవకొండ, డిసెంబర్ 1 (అనంత ప్రభ
ఉరవకొండ షిర్డీసాయి దేవాలయంలో గత నెల మూడవ వారంలో జరిగిన చోరీ కేసును ఉరవకొండ యు.పి.ఎస్ పోలీసులు ఛేదించారు. వజ్రకరూరు మండలం రాగులపాడు గ్రామానికి చెందిన సిలివేరి రంగస్వామిని ఈరోజు అరెస్టు చేసినట్లు ఉరవకొండ యు.పి.ఎస్ సి.ఐ సురేష్ బాబు, ఎస్సై జనార్ధన్ నాయుడులు తెలిపారు. ఇతని నుండీ షిర్డీ సాయిబాబా స్వామి వారి పంచ లోహ విగ్రహం, వెండి గిన్నె మరియు పూజా సామగ్రి స్వాధీనం చేసుకున్నామన్నారు. గత నెల 18 వ తేదీ అర్ధరాత్రి సమయంలో ఉరవకొండలోని సాయిబాబా దేవాలయంలో ఇతను చొరబడి ప్రస్తుతం స్వాధీనం చేసుకున్న వస్తువులను ఎత్తుకెళ్లాడని... బళ్లారిలో వీటిని విక్రయించాలని వెళున్నట్లు పక్కా రాబడిన సమాచారం అందింది. జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ %ఖూ% గారి ఆదేశాల మేరకు గుంతకల్లు డీఎస్పీ శ్రీనివాస్ పర్యవేక్షణలో తాను, ఎస్సై మరియు హెడ్ కానిస్టేబుల్ అంజయ్య,కానిస్టేబుళ్లు రామాంజినేయులు, కులశేఖర్ రెడ్డి, సోమశేఖర్, లక్ష్మినారాయణ, చంద్రశేఖర్ లు బృందంగా వెళ్లి అరెస్టు చేశామని సి.ఐ తెలిపారు.

# ఫాదర్ ఫెర్రర్ ఉద్యోగస్తుల క్రికెట్ టోర్నీ రెండో రౌండ్ పోటీలను ప్రారంభించిన మచ్చా రామలింగారెడ్డి

అనంతపురం, డిసెంబర్ 1 (అనంత ప్రభ
ఉద్యోగస్తులు అందరూ క్రీడా స్ఫూర్తితో క్రికెట్ ఆడాలని గెలుపు ఓటములను సమానంగా తీసుకుని రాణించాలని ఉద్యోగుల ఐక్యత కోసం నిర్వహిస్తున్న టోర్నమెంట్ ను విజయవంతం చేయడానికి ఉద్యోగులందరూ కలిసికట్టుగా ఆడాలని ఏపీ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ట్రస్ట్ చైర్మన్, అధ్యక్షులు వెటరన్స్ క్రికెట్ అసోసియేషన్ మచ్చా రామలింగారెడ్డి పిలుపునిచ్చారు

వెటరన్స్ క్రికెట్ అసోసియేషన్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫాదర్ ఫెదర్ ఉద్యోగస్తుల క్రికెట్ టోర్నమెంట్ రెండో రౌండ్ పోటీలను ఆదివారం ఉదయం మచ్చా రామలింగారెడ్డి చైర్మన్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ఆర్గనైజింగ్ సెక్రటరీ విజయరాజు అధ్యక్షత వహించారు కార్యక్రమంలో ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు అడ్వకేట్ జయరాంరెడ్డి, శంకర్, బాలాజీ నాయక్, రఘు షాకిర్, ఇతర ఉద్యోగ టీంలో పాల్గొన్నాయి

ఈ సందర్భంగా మచ్చా రామలింగారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఉద్యోగస్తుల కోసం ప్రత్యేకంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం శుభపరిణామని ఉద్యోగస్తులందరూ నిత్యం పని ఒత్తిడితో ఉన్నటువంటి వారికి ఈ టోర్నమెంట్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు అనంతరం అడ్వకేట్ జట్టు పోస్టల్ ఎంప్లాయిస్ జట్టు జిల్లా పరిషత్ ఎంప్లాయిస్ జట్టు జేఎన్టీయూ టీములను ముఖ్య అతిథి మచ్చరామలింగారెడ్డి పరిచయం చేసుకుని లాంఛనంగా రెండో రౌండ్ పోటీలను ప్రారంభించారు. మ్యాన్ అఫ్ ది మ్యాచ్ అవార్డును జిల్లా పరిషత్



క్రీడాకారుడు దుర్గేష్ కి మచ్చా రామలింగారెడ్డి అవార్డు అందజేశారు మ్యాచ్ లను మచ్చా రామలింగారెడ్డి బ్యాటింగ్ చేసి జయరాంరెడ్డి బౌలింగ్ చేయగా లాంఛనంగా ప్రారంభించారు

# మడకశిర లో 1డిసెంబర్'2024 వరల్డ్ ఎయిడ్స్ దినోత్సవం

మడకశిర, డిసెంబర్ 1 (అనంత ప్రభ
ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి , ఐసీటీసీ మడకశిర మరియు ఫోర్డ్ స్వచ్ఛంధ సంస్థ వారి ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మడకశిర లో అవగాహన మరియు ర్యాలీ

ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మండలి ప్రాజెక్టు డైరెక్టరు మరియు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ, ఆదేశాల మేరకు ఆదేశాల ప్రకారము ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మడకశిర ఫోర్డ్ స్వచ్ఛంధ సంస్థ వారి ఆధ్వర్యంలో ఎయిడ్స్ పై ర్యాలీ అవగాహన కార్యక్రమము ర్యాలీ , మడకశిర ఏరియా హాస్పిటల్ మెడికల్ డాక్టర్ నేహా , బాలాజీ గారు,ఫోర్డ్ డైరెక్టర్ బదరిష్ గారు, ర్యాలీ ను ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీ నేహా గారు, ఎస్ఐ. బాలజి , ప్రాజెక్ట్ డైరెక్ట బదరిష్ గారు, ప్రాజెక్ మేనేజర్ అశ్వత్థ నారాయణ, మూర్తి,మహలింగప్ప, ఐసిటిసి, బ్లడ్ స్టోరేజి చిట్టిబాబు %డ% ఫోర్డ్ సిబ్బంది ర్యాలీ ను రాజశేఖరరెడ్డి సర్కిల్ లో మానవహారం , ప్రతిజ్ఞ చెయ్యడం జరిగింది. డా: నేహా గారు,ప్రాజెక్టు డైరెక్టర్ బదరిశ్ గారు, ప్రాజెక్ట్ మేనేజర్ అశ్వత్థ నారాయణ, హెచ్ఐవి /ఎయిడ్స్ పై ర్యాలీ, మానవహారం మరియు అవగాహన నిర్వహించడం అయినది.



ఈ కార్యక్రమం లో హెచ్ ఐ వి ఏ విదంగా వస్తుంది,పరీక్షలు ఎక్కడ నిర్వహిస్తారు, హెచ్ ఐ వి వ్యాధిగ్రస్తులకు ఏ ఆర్ టి మందులు ఎక్కడ దొరుకుతాయి, హెచ్ ఐ వి సోకిన గర్భవతి నుంచి బిడ్డకు రాకుండా మందులు ఉపయోగించి రక్షించవచ్చు అనే విషయాలపై , సమాచార నెంబర్ 1097 పైన అవగాహన కల్పించారు, ఫోర్డ్ ప్రాజెక్ట్ మేనేజర్ అశ్వత్థ నారాయణ , మూర్తి, కవిత , లలితా, నాగేశ్వరి , లక్ష్మీ , గీత, సాకమ్మా, గీత, విహన్ ఔట్ రీచ్ వర్కర్ భాష, చైల్డ్ పండ్ సరితా, పాల్గొన్నారు.

## పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలి మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర్ రెడ్డి

కూడేరు, డిసెంబర్ 1 (అనంత ప్రభ
ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై విశేశ్వర్ రెడ్డి ఆదివారం రోజున ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ నాడు ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు సాధ్యం గాని హామీలతో ప్రజలను నమ్మించి అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ప్రజా వ్యవస్థను గాలికి వదిలేసారని ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకోలేక పోయారని ఎన్నికలకు ముందు ప్రజల మీద విద్యుత్తు చార్జీల భారం పడకుండా చూస్తాము అని చెప్పి ప్రస్తుతం ఇంధన సర్దుబాటు చార్జీల పేరుతో తాజాగా 9000 కోట్ల రూపాయలు దీపావళికి 6%శీ%72 కోట్ల రూపాయలు మొత్తం 15485 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రజల మీద విద్యుత్ చార్జీల పెంచి మోయలేని భారం మోపారు. తక్షణం ఉపసంహరించుకోవాలని వైయస్సార్ పార్టీగా కోరుతున్నాం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలలు తిరగకుండానే ప్రజలకి వాతలే వాతలు పెడుతున్నారు .రాష్ట్రంలో ప్రజలకు సంపద సృష్టించడం అంటే ప్రజలపై



భారం మోపడం అప్పులు చేయడం . అర్థం వస్తున్నది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటి వరకు చేసిన అప్పు 67,237 కోట్ల రూపాయలు చేరింది. ఒకవైపు ప్రజల మీద విద్యుత్ చార్జీలు భారం మోపుతూ రాష్ట్రాన్ని అప్పులు పాలు చేస్తూ ప్రజలను మోసం చేసి ఎన్నికల్లో ఓట్లు వేయించుకొని ఎన్నికల హామీలు అమలు చేయకుండా కూటమి ప్రభుత్వం కాలం గడపడం సరైనటువంటి పద్ధతి కాదని మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు.

## శింగనమల ఎయిడ్స్ దినోత్సవ ర్యాలీ

శింగనమల, డిసెంబర్ 1 (అనంత ప్రభ
సింగనమల మండల కేంద్రంలో ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి నందు డాక్టర్ కె పుష్పలత ర్యాలీ చేపట్టారు అనంతరం వారు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా హాస్పిటల్ నందు హెచ్ఐవి ఎయిడ్స్ సేవలు వివిధ జిల్లాల ప్రజలకు అందిస్తూ ప్రస్తుతం 40 వేలకు పైగా పరీక్షలు చేయగా సుమారు 500 పైబడిన ఎయిడ్స్ కేసులు గుర్తించడం జరిగిందన్నారు అలాగే ఏ ఆర్ టి మందులు అందుబాటులో ఉందన్నారు నియోజకవర్గం ప్రజలు ఉపయోగించుకోవాలని తెలిపారు అదేవిధంగా ఐ సి టి సి కౌన్సిలర్ వెంకటపతి మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన పెంచుకోవడం ద్వారా సౌకర్యం ఎంతమైనా జీవితం పొంది ఎయిడ్స్ రహిత సమాజంలో జీవించచ్చన్నారు అత్యధికంగా సింగనమల మండలంలో అత్యధికంగా




ఎయిడ్స్ కేసులు గుర్తించడం జరిగిందన్నారు గార్లదిన్నె బుక్కరాయసముద్రం మరియు నార్పల వాసులు నిరంతర సేవలు పొందవచ్చుమని అన్నారు

ఈ కార్యక్రమంలో వహీదా బేగం ఆస్పత్రి సిబ్బంది నర్స్ స్టాఫ్స్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక మాస వనభోజన కార్యక్రమంలో పాల్గొన్నపద్మశాలీయులు

యాడికి, డిసెంబర్ 1 (అనంత ప్రభ
కార్తీక మాసం చివరి రోజు ఆదివారం జమ్మలమడుగు గ్రామంలో శ్రీ రంగనాథ స్వామి కళ్యాణ మండపం నందు శ్రీ పద్మశాలీయ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్తీక వనభోజన కార్యక్రమానికి యాడికి మండలం బహూత్తమ పద్మశాలీయ సంఘం తరఫున యాడికి పద్మశాలి సంఘం ప్రెసిడెంట్ జానపాటి గురుమూర్తి, వైస్ ప్రెసిడెంట్ కాల్వ శ్రీనివాసులు, సెక్రటరీ లింగంపల్లి నాగ రంగయ్య, ప్రింటింగ్ ప్రెస్ సీనా, కాల్వ జనార్ధన, వద్ది రాజశేఖర్, జానపాటి



నాగేష్, పురుషోత్తం, చెన్నయ్య, జక్కా లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు. కార్తీక వన భోజనం ఏర్పాటు చేసిన జమ్మలమడుగు పద్మశాలియ సంఘం వారికి యాడికి సంఘం వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

## నేటి నుండి కొత్త రేషన్ కార్డులకు, పింఛన్లకు



యాడికి, డిసెంబర్ 1 (అనంత ప్రభ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నేటి నుండి కొత్త రేషన్ కార్డులకు, పింఛన్లకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు యాడికి టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే అర్హులైన పేదలకు కొత్త రేషన్ కార్డులు, కొత్త పింఛన్లు మంజూరు చేస్తామని ఇచ్చిన హామీ మేరకు నేటి నుండి ఆయా సచివాలయాల్లో అర్హులైన వారు నమోదు చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు, వృద్ధాప్య, వితంతువు, ఒంటరి మహిళ, వికలాంగులు, డప్పు కళాకారులు , చర్మ కళాకారులు, కల్లుగీత కార్మికులు తదితర వారు కూడా పెన్షన్లకు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. రేషన్ కార్డులలో కుటుంబ సభ్యుల మార్పులు చేర్పులు, కొత్త కార్డుల మంజూరు కొరకు అర్హులైన ప్రతి ఒక్కరు వారి వారి సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## మాజీ ఎమ్మెల్యే ను పరామర్శించిన పామిడి వైఎస్ఆర్సిపి నేతలు..



గుంతకల్లు , డిసెంబర్ 1 (అనంత ప్రభ

గుంతకల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు వెంకటరామిరెడ్డి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో హైదరాబాదులోనీ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం హైదరాబాదులోని తన సొంత గృహం నందు ఉంటున్నటువంటి గుంతకల్లు మాజీ శాసనసభ్యులు వై వెంకట్రామిరెడ్డి ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందని పామిడి మండలానికి చెందినటువంటి వైఎస్సార్ సీపీ నాయకులు మండల జడ్పీటీసీ లావనూరు శోభ మధుసూదన్ రెడ్డి, పట్టణ కన్వీనర్ జో జోడి కుమార్, క్లాస్ వన్ కాంట్రాక్టర్ సురేష్ , రాజు త్వరగా కోలుకోవాలని దేవుని ప్రార్థిస్తూ గుంతకల్ నియోజకవర్గం కార్యకర్తలకు ప్రజలకు అండగా ఉండాలని కోరడమైనది. అంతేకాకుండా గుంతకల్లు నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదాలు ఎప్పుడూ ఉంటాయని త్వరగా కోలుకొని గుంతకల్లు నియోజకవర్గం లో పర్యటించాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో మండల జడ్పిటిసి లావనూరు శోభ మధుసూదన్ రెడ్డి, పట్టణ కన్వీనర్ జో జోడి కుమార్, కాంట్రాక్టర్ సురేష్, రాజు పాల్గొనడం జరిగింది..

## కొత్త రేషన్ కార్డులు పెన్షన్లకు దరఖాస్తులు..




గుంతకల్లు , డిసెంబర్ 1 (అనంత ప్రభ

రాష్ట్రవ్యాప్తంగా డిసెంబర్ 2వ తారీకు నుండి డిసెంబర్ 28వ తారీకు వరకు కొత్తగా రేషన్ కార్డులు మరియు పెన్షన్లు దరఖాస్తులను గ్రామ వార్డు సచివాలయాలలో దరఖాస్తులు ఇవ్వాలని పామిడి ఎంపీడీవో తేజోజ్ఞ తెలపడం జరిగింది. కొత్తగా కార్డులలో మార్పులు చేర్పులు కోసం దరఖాస్తు చేసుకోవచ్చని, సంక్రాంతి లోపు అర్హులను గుర్తించి ప్రభుత్వ మార్గదర్శకాలానుగుణంగా కొత్త రేషన్ కార్డులు పెన్షన్లు మంజూరు చేయనున్నారు. కొత్తగా పెళ్లయిన వారికి రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకోవాలని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం మంజూరు చేస్తుందని, దీంతో కొత్తజంటలకు కొత్త రేషన్ కార్డులు మరియు అర్హులైన వృద్ధులు, వికలాంగులకు కూడా పెన్షన్లు మంజూరు అవుతాయని పామిడి ఎంపీడీవో తేజోజ్ఞ తెలపడం జరిగింది..

## గంగమ్మ తల్లికి సహస్ర దీపాలంకరణ..



పామిడి, డిసెంబర్ 1 (అనంత ప్రభ

పామిడి పట్టణం స్థానిక బెస్తవీధి నందు వెలసిన శ్రీ శ్రీ శ్రీ గంగమ్మ దేవాలయంలో కార్తీకమాసం పురస్కరించుకొని భక్తులు అందరు పెద్ద-ఎత్తున పాల్గొని గంగమ్మ తల్లికి సహస్ర దీపాలంకరణ సేవ చేసారు. అలాగే ప్రతి నేల అమావాస్య రోజున అమ్మవారికి ప్రత్యేక అలంకారం చేసి భక్తులందరికి భోజనాలు ఏర్పాటు చేస్తారు. ఈ కార్యక్రమంలో భక్తులు అందరూ పాల్గొని జయప్రదం చేసారు. అలాగే ప్రతి సంవత్సరం డిసెంబర్ 7వ తెడిన గంగమ్మ అమ్మ వారి జాతర ఘనముగా నిర్వహించటం జరుగుతుంది. అలాగే మధ్యాహ్నం 1 గంటలకు భోజనకార్యక్రమము జరుగును. సాయంత్రం శ్రీ గంగమ్మ అమ్మవారి ఊరగింపుజరుగును. భక్తులు అందరు పెద్దఎత్తున పాల్గొనవలసింది గా కమిటీ వారు కోరటం జరిగింది..

## ఏపి నాయీ బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ ఆదినారాయణ ఘనంగా సత్కరించిన దండు శ్రీనివాసులు.



శింగనమల, డిసెంబర్ 1 (అనంత ప్రభ

అనంతపురం నగరంలోని మాసినేని గ్రాండ్ నందు తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రనాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన యం.ఆదినారాయణ ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా యం.ఆదినారాయణ మాట్లాడుతూ..... సింగనమల మండలంలో తెలుగుదేశం పార్టీ అమలు చేసిన కార్యక్రమాల్లో నన్ను ప్రోత్సహించి తెలుగుదేశం పార్టీలో రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శిగా, ఇంటిగ్రేడ్ శిక్షణ కార్యక్రమానికి అనంతపురం పార్లమెంట్ కన్వీనర్ గా బాధ్యతలు ఇప్పించి అలాగే వైసిపి ప్రభుత్వం లో అక్రమ మద్యంపై నిలదీసి ప్రెస్ మీట్ పెట్టినందుకు నాపైన నా కుటుంబ సభ్యుల పైన దాడి చేసినప్పుడు నా కుటుంబానికి అండగా నిలిచి నా కుటుంబ సభ్యుల్ని ఓదార్చి అండగా నిలిచి నన్ను ప్రోత్సహించి తెలుగుదేశం పార్టీలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడి బీసీ కులాల్లో వెనకబడినటువంటి నాయి బ్రాహ్మణ కమ్యూనిటీకి చెందిన నన్ను ప్రోత్సహించి, నా మీద నమ్మకంతో ఈ స్థాయికి ఎదగడానికి నాకు సహకారాలు అందించిన తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు నేను నా కుటుంబ సభ్యులు అందరము కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కుల్లాయప్ప, అనంతపురం పార్లమెంటు బిసి సెల్ అధికార ప్రతినిధి బండి పరుశురాం, బీసీ సెల్ శింగనమల నియోజకవర్గ అధ్యక్షులు బెస్త నారాయణస్వామి,వాణీజ్యవిభాగం పార్లమెంట్ కార్య నిర్వహణ కార్యదర్శి దేరంగుల శంకరయ్య, దండు సతీష్,శింగనమల మండల తెలుగు యువత అధ్యక్షులు కాయల సురేష్ యాదవ్, దండు ప్రకాష్,కల్లుమడి నల్లప్ప, రంగస్వామి, సోమప్ప, పుల్లయ్య, నాయి బ్రాహ్మణ పార్లమెంట్ సభ్యులు వెంకటప్ప, తాడిమర్రి సురేంద్ర, ఐ టి డి పి చాంపియన్ మునీంద్ర, బాబావలి కాయల శివశంకర్,సూరి, తదితరులు పాల్గొన్నారు

## మరుట్ల -2 లో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను పగలగొట్టిన కాపర్ వైర్ ను చోరీ చేసిన దొంగలు



కూడేరు, డిసెంబర్ 1 (అనంత ప్రభ

కూడేరు మండలం స్థానిక మండల పరిధిలోని మరుట్ల-2 గ్రామంలో శనివారం రోజున దొంగల హల్చల్ చేశ-ారు. రైతులు పొలానికి వేసుకున్న ట్రాన్ఫర్ ను పగలగొట్టి దాదాపు 100 కేజీల కాపర్ వైర్ దొంగలించారు. ఇటీవల మరుట్ల-3 లో దొంగలు ట్రాన్స్ఫార్మర్ పగలగొట్టి కాపర్ వైరుని చోరీ చేసిన ఘటన మరువకముందే మరుట్ల-2 లో శనివారం రోజున దొంగల ముఠాగా ఏర్పడి మూడు ట్రాన్స్ఫార్మర్లను పగలగొట్టి అందులోనే కాపర్ వైర్ ను దొంగలించారు. మూడు ట్రాన్స్ఫార్మర్లోని కాపర్ వైరు దాదాపుగా లక్ష రూపాయలు దాకా ఉంటుందని కాపర్ వైర్ ను దొంగలించి దొంగ మార్కెట్ కు తరలించి విక్రయించే సొమ్ము చేసుకోవడానికి కోసమే దొంగలు హల్చల్ చేస్తున్నట్లు సమాచారం , అదేవిధంగా మండల వ్యాప్తంగా అక్కడక్కడ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను పగలగొట్టి కాపర్ వైర్ చోరీల కు పాల్పడుతున్నారు.

## కల్తీ కల్లు దుకాణాల అనుమతులు రద్దు చేయాలి



తాడిపత్రి, డిసెంబర్ 1 (అనంత ప్రభ

తాడిపత్రి పట్టణ సిపిఐ కార్యదర్శి చిరంజీవి యాదవ్ మాట్లాడుతూ!

తాడిపత్రి ప్రాంతంలో కల్తీ కల్లు దుకాణాలను అనుమతులు ఏ విధంగా ప్రభుత్వం అధికారులు, ఎక్సైంజ్ అధికారులు ఇస్తారు.

ఎక్సైంజ్ అధికారులను ఒకటి అడుగుతున్నాం, తాడిపత్రి ప్రాంతంలో ఎక్కడ ఈత చెట్ల వనం ఉన్నది చెప్పండి. మీరు లంచాలకు పాల్పడి విచ్చలవిడిగా కల్లు దుకాణాలకు అనుమతులు ఎలా ఇస్తారు. ఈ కల్లులో మత్తు పదార్థాలు కలుపుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. గతంలో నాగరాజు అనే వ్యక్తి కల్లు దుకాణం వద్ద కల్లు తాగి అక్కడికి అక్కడే చనిపోతే అతని జీప్ లో డెడ్ బాడీని తీసుకొచ్చి ఇంటికాడ పారేసి పోవడం జరిగింది. అప్పుడు సిపిఐ పార్టీగా అతని కుటుంబం తరపున తరపున పోరాడి న్యాయం జరిగేటట్టుగా చూడడం జరిగినది. ఎక్సైంజ్ అధికారులు మామూళ్ల మత్తులో ఉన్నారు తప్ప ఏనాడన్న గాని కల్లు దుకాణాల వద్ద వచ్చి కల్లు లో ఏమేమి కల్తీ చేసి కలుపుతున్నారో చూఇస్తూనారా? తాడిపత్రి ప్రాంతంలో అనేక చోట్ల బెల్టు షాపులు కూడా నడుపుతున్నారు. ఇవన్నీ ఎక్సైంజ్ అధికారులకు కనపడవా?

కావున ప్రజా ప్రతినిధులు ,ప్రభుత్వ అధికారులు, ఎక్సైంజ్ అధికారులు, కల్తీ కల్లు దుకాణాల అనుమతులు రద్దుచేసి ప్రజల ప్రాణాలు కాపాడాలని చెప్పి భారత కమ్యూనిస్టు సిపిఐ పార్టీగా సంబంధిత అధికారులను హెచ్చరిస్తున్నాం. లేదంటే మహిళలతో కలిసి కల్లు దుకాణాల ను ధ్వంసం చేయాల్సి వస్తుంది. పాల్గొన్నవారుబీ-ఎఐ టి సి యు .జిల్లా ఉప అధ్యక్షులు,శ్రీనివాసులు, టౌన్ ఎఐ టి సి యు అధ్యక్ష కార్యద్యులు,రమణ,ఉమాగౌడ్, సహాయ కార్యదర్శి శ్రీనా, రావి,రామకృష్ణ తదితరులు

## విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి,శవంతో కుటుంబ సభ్యుల బాధ్యుడు ఇంటిముందు నిరసన



కూడేరు, డిసెంబర్ 1 (అనంత ప్రభ

కూడేరు మండలం స్థానిక మండల పరిధిలోని, చోళ సముద్రం గ్రామానికి చెందిన కురుబ శివ ఇటీవల విద్యుత్ షాక్ తో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం రోజున మృతి చెందాడు. ట్రాన్స్ఫార్మర్ల ఫీజు లేస్తూ కరెంట్ షాక్ గురై మృతి చెందాడు. దీంతో మృతుడు బంధువులు కుటుంబ సభ్యులు శవంతో మృతికి కారణమైన వ్యక్తి ఇంటి ముందు నిరసన దిగారు. పోలీసులు అందించిన వివరాల మేరకు చోళ సముద్రం గ్రామానికి చెందిన నాప నాగరాజు తోటలో ట్రాన్స్ఫార్మర్ లో ఫీజులు పోవడంతో నాప నాగరాజు కురుబ శివతో ఫీజులు వేయించడానికి విద్యుత్ స్తంభాన్ని ఎక్కించాడు. ఫీజులు వేస్తున్న సమయంలో కరెంట్ సరఫరా కావడంతో షాక్ గురైన శివ తీవ్ర గా యాలయ్యాయి. వెంటనే అనంతపురం ప్రభుత్వాసుపత్రికి చికిత్స కోసం తరలించారు. దాదాపు నెల రోజులపాటు చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. మృతుడికి భార్య ఆశ తో పాటు ఆరు నెలలు చిన్నారి ఉండటంతో మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలని కుటుంబ సభ్యులు నాప నాగరాజు ఇంటి వద్ద శవంతో నిరసనగ దిగారు. విషయం తెలుసుకున్న పోలీసులు బాధితులతో చర్చించిన ఫలితం దక్కలేదు . మృతికి కారణమైన నాప నాగరాజు రావాలని బాధితులకు న్యాయం జరిగే వరకూ శవాన్ని ఇక్కడి నుండి తరలించేది లేదని భీష్మించుకుని కూర్చున్నారు. దీంతో పోలీసులు చేసేదేమీ లేక శాంతిభద్రత సమస్య రాకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఆడబిడ్డ నిధి పోస్ట్ ఆఫీస్ ఖాతాల్లో అంటూ అసత్య ప్రచారాలు

అనంతపురం, డిసెంబర్ 1 (అనంత ప్రభ

ఆడబిడ్డ నిధి పథకం కింద పోస్ట్ ఆఫీస్ ఖాతాలో ప్రతినెల 1500 జమ అవుతాయని కొందరు ఫేక్ ప్రచారం చేశారు.... దీంతో పోస్ట్ ఆఫీస్ చుట్టూ అకౌంట్ ఓపెన్ చేయడానికి మహిళలు బారులు తీరారు.... ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ దృష్టికి రాగానే ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు... కొందరు ఆకతాయిలు సృష్టించిన అబద్ధపు ప్రచారాలు నమ్మవద్దని ప్రజలను కోరారు.... సొంత పనులు మానుకొని పోస్ట్ ఆఫీసుల చుట్టూ తిరగవద్దని ఆయన నగర ప్రజలకు విజ్ఞప్తి చేశ-ారు.... పేద ప్రజలను తప్పుదోవ పట్టించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు... పోస్ట్ ఆఫీస్ ఖాతా 200 రూపాయలతో తెరవాల్సి వస్తుందని, అందులో 175 రూ-పాయలు పోస్ట్ ఆఫీస్ కి వెళ్తుందని... కేవలం 25 రూపాయలు మాత్రమే అకౌంట్లో ఉంటుందనే విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు.... ఆడబిడ్డ పథకం విధివిధానాలు పూర్తి అయిన వెంటనే ప్రభుత్వమే పత్రిక ప్రకటన విడుదల చేస్తుందని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు.... వారం రోజుల నుండి వందల సంఖ్యలో ప్రజలు చలి పులిని కూడా లెక్కచేయకుండా పోస్ట్ ఆఫీస్ ల వద్ద బారులు తీరడంతో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఈ ప్రకటన చేయవలసి వచ్చింది....

## 1 వ డివిజన్ నందు పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమం



అనంతపురం, డిసెంబర్ 1 (అనంత ప్రభ

చంద్రబాబు గారి ఆదేశాల మేరకు మరియు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే గౌరవనియలు శ్రీ దగ్గుపాటి వెంకట ప్రసాద్ అన్న ఆదేశాల మేరకు 1 వ డివిజన్ నందు పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమం జరుగుతున్నది ఈ కార్యక్రమం లో బిల్డర్ బోయ రాము.దూదేకుల చాంద్ బాషా. గుడిపూడి శ్రీనివాసులు. చంద్రమౌళి.వైకుంఠం రమణ..బోయ నాగేష్. వడ్డే నాగరాజు.ముబారక్. చిన్నీ.మాలిక్. దుర్గాప్రసాద్.హర్షద్ పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీలు చేపట్టిన ఎస్ఐ శరత్ చంద్ర



శింగనమల, డిసెంబర్ 1 (అనంత ప్రభ

శింగనమల మండలంలో శింగనమల సీఐ కౌలుట్లయ్య ఆదేశాల మేరకు పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో ఆదివారం వాహనాల తనిఖీలు నిర్వహించినట్లు శింగనమల ఎస్ఐ శరత్ చంద్ర తెలియజేశారు. ప్రజల భద్రత మరియు రక్షణలో భాగంగా శింగనమల గార్లదిన్నె ప్రధాన రహదారిలో వాహనాలను తనీఖీ చేసి జరిమానాలు విధించినట్లు తెలియజేశారు. ట్రాఫిక్ నియంత్రణ, నేరాల కట్టడిపై నిఘా, రోడ్డు సేఫ్టీ నియమాలపై ప్రజల్లో అవగాహన, తదితర చర్యలు చేపట్టామని తెలిపారు.

## పామిడమ్మ గుడి వద్ద ఆధార్ క్యాంప్..



పామిడి, డిసెంబర్ 1 (అనంత ప్రభ

పామిడి పట్టణం నందు సోమవారం నుండి మదీనా ఏరియా-1 సచివాలయం పరిధిలో పామిడమ్మ గుడినందు ఆధార్ క్యాంపు నిర్వహించబడుతుంది. పామిడి ప్రజలను వినియోగించుకోవలసినదిగా తెలియచేయడమైనది. ఎంపీడీవో సహకారముతో ఈ క్యాంపు నిర్వహించబడుతున్నది. త్వరలోనే మరికొన్ని ప్రైవేట్ వ్యక్తుల ఆధ్వర్యంలో కొత్త ఆధార్ కేంద్రాలు పామిడి మండల కేంద్రములో ఏర్పాటు చేయుటకు అనుమతి మంజూరు కొరకు ప్రతిపాదనలు పంపబడుతున్నవి. అవి మంజూరు అయితే కూడా ఈ సమస్య శాశ్వతంగా పరిష్కరించబడుతుంది. ఒక్కొక్క ఎంట్రీ కి 15 నుంచి 25 నిమిషాల సమయం పడుతుంది. కొద్దిమంది ఈ ఆధార్ సెంటర్లయందు కూడా వరుస పద్ధతి పాటించకుండా తమ బంధువులకు మొదట చేయాలని సిబ్బంది మీద వత్తిడి చేస్తున్నారని దృష్టికి వచ్చినది. గతవారములో పోలీసుల సహకారం తో నిర్వహించాల్సి వచ్చినది. కావున ఆలా ప్రవర్తించవద్దని, సజావుగా నిర్వహించడానికి సహకరించాలని ప్రతి ఒక్కరికీ పామిడి తహసిల్దార్ విన్నవించడమైనది..

## ప్రతి ఒక్క పౌరుడు హెచ్ఐవి పట్ల అవగాహన కలిగి ఉండాలి




అనంతపురం, డిసెంబర్ 1 (అనంత ప్రభ

ప్రతి ఒక్క పౌరుడు హెచ్ఐవి పట్ల అవగాహన కలిగి ఉండేలా చూడాలని పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా ఆదివారం జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు విభాగము, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో భారీ అవగాహన ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీని ఆర్ట్స్ కాలేజ్ ఆవరణంలో ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ, జిల్లా పరిషత్ చైర్పర్సన్ బోయ గిరిజమ్మ సంయుక్తంగా పచ్చ జెండా ప్రారంభించారు. ఈ ర్యాలీ ఆర్ట్స్ కాలేజ్ నుండి ప్రారంభమై టవర్ క్లాక్, సుభాష్ రోడ్డు మీదుగా సాగి సప్తగిరి సర్కిల్ కు చేరుకుంది. సప్తగిరి సర్కిల్ లో మానవహారంగా ఏర్పడి హెచ్ఐవి నియంత్రణకు పాటుబడతామని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక్క పౌరుడు హెచ్ఐవి పట్ల అవగాహన కలిగి ఉండేలా చూడాలని, ప్రస్తుతం హెచ్ఐవి జిల్లాలో తగ్గుముఖం పట్టిందని, హెచ్ఐవి పూర్తిగా నిర్మూలించడానికి వైద్య ఆరోగ్యశాఖ తోపాటు మిగతా అన్ని శాఖలు మరియు స్వచ్ఛంద సంస్థలు కృషి చేయాలని కోరారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఈబీదేవి మాట్లాడుతూ డిసెంబర్ ఒకటో తేదీ నాడు ప్రపంచవ్యాప్తంగా ఎయిడ్స్ దినం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందని, హెచ్ఐవి పట్ల ప్రజలందరికీ అవగాహన కలిగించేందుకు హెచ్ఐవి తో ప్రభావితమైన కుటుంబాలకు బాసటగా నిలిచేందుకు ప్రపంచ ఎయిడ్స్ రోజు ఉపకరిస్తుందని తెలిపారు. ఈ సంవత్సరం'హక్కుల మార్గాన్ని అనుసరించండి-నా ఆరోగ్యం నా హక్కు' అని నినాదంతో ప్రపంచ ఎయిడ్స్ దినాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు.




## కళ్లు ఆరోగ్యంగా ఉండాలంటే.. ఈ పోషకాలు చాలా ముఖ్యం..!



కళ్లు ఆరోగ్యంగా ఉంటేనే మనం ప్రపంచాన్ని చూడగలుగుతాం. అందుకు కళ్లను రక్షించుకోవడానికి ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలని నిపుణులు అంటున్నారు. కళ్లు ఆరోగ్యంగా ఉండటానికి, విటమిన్ ఏ మాత్రం సరిపోతుందని చాలా మంది అనుకుంటారు. కానీ కళ్లు హెల్తీగా ఉండటానికి మరికొన్ని మిటమిన్లు కూడా అవసరం. ఆ విటమిన్లు ఏమిటో ఈ స్టోరీలో చూద్దాం.

విటమిన్ ఏ..

విటమిన్ ఏ కంటిచూపునకు తోడ్పడుతుంది. విటమిన్ ఏ రెటీనాలో వర్ణద్రవ్యాల్ని ఏర్పరచడానికి సహాయపడుతుంది. మొక్కల్లో విటమిన్ ఎ బీటా కెరోటిన్ రూపంలో ఉంటుంది. ఆకుకూరల్ని ఆహారంగా తీసుకున్నప్పుడు బీటా కెరోటిన్ శరీరంలోని పేగుల్లో విటమిన్ %ూ%గా మార-ుతుంది. రోజువారీ తీసుకునే ఆహారంలో విటమిన్ %ూ% 750 మి.గ్రాముల పరిమాణంలా ఉండాలి. బొప్పాయి, క్యారెట్, ఆకుకూరలు, గుడ్లు, చేపనూనె, పాలు, పసుపు పచ్చని ఫలాలు (గుమ్మడి పండు, జామ పండు), వెన్న, టమాటాలో విటమిన్ ఏ పుష్కలంగా ఉంటుంది. ఇవి మీ డైట్‌లో చేర్చుకుంటే.. మీ కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి.

విటమిన్ ఇ..

విటమిన్ ఇ ఆల్ఫా టోకోఫెరోల్ మాలిక్యులర్ స్ట్రక్చర్‌లో ఉంటుంది. విటమిన్ ఇ శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఇది ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతుంది, కళ్ల ప్రొటీన్ నిర్మాణాన్ని రక్షించడానికి సహాయపడుతుంది. విటమిన్ ఇ పొందడానికి బాదం, పొద్దుతిరుగుడు, వేరుశనగలు, సోయాబీన్స్ మీ డైట్‌లో ఎక్కువగా తీసుకోండి.

విటమిన్ సీ..

కంటి ఆరోగ్యంలో విటమిన్ సి ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. విటమిన్ సీ.. కళ్లను యు వి కిరణాల నుంచి రక్షిస్తుంది. విటమిన్ సి శరీరంలోని ఆక్సీకరణ నష్టాన్ని తగ్గిస్తుంది. ఈ ఆక్సీకరణ ఒత్తిడి కారణంగా.. వయస్సు పెరిగే కొద్దీ, కంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. మీ కళ్లను రక్షించుకోవడానికి సిట్రస్ కమల, బ్రోకలీ, బ్లాక్ బెర్రీలు, ద్రాక్షపండు, జామపండు, యాపిల్ వంటి పండ్లు తీసుకోండి.

## పాదాలు నల్లగా మారాయా..? ఈ టిప్స్ ఫాలో అయితే తెల్లగా నిగనిగ మెరుస్తాయి..!



అమ్మాయిలు ముఖం, చేతులు, మెడ సౌందర్యం కోసం తీసుకునేంత కేర్ పాదల విషయంలో తీసుకోరు. అందుకే చాలామంది పాదాలు నల్లగా, నిర్జీవంగా మారతాయి. అసలే వేసవికాలం.. ఎండకు డైరెక్ట్‌గా ఎక్స్‌ఫోజ్ అయ్యే భాగాలలో.. పాదాలు కూడా ఒకటి. సమ్మర్‌లో ఇంకా ఎక్కువగా టాన్ పేరుకుపోయి.. నల్లగా మారతాయి. పాదాల టాన్ తొలగి ప్రకాశవంతంగా మెరవాలంటే.. కొన్ని న్యాచురల్ టిప్స్ సహాయపడతాయి.

శనగపిండి, పెరుగు..
పెరుగులో ఉండే లాక్టిక్ యాసిడ్ సున్నితమైన ఎక్స్‌ఫోలియేటర్‌గా పనిచేస్తుంది. దీనిలో ట్యాన్‌ను తొలగించే గుణాలు కూడా ఉన్నాయి. శెనగపిండిలోని పోషకాలు చర్మంపై పేరుకున్న డెడ్ సెల్స్, వ్యర్థాలను తొలగిస్తాయి. మీరు టాన్ ప్యాక్ తయారు చేసుకోవడానికి 1 టేబుల్ స్పూన్ శనగపిండి, 3 టేబుల్ స్పూన్ల పెరుగు తీసుకుని పేస్ట్‌లా తయారు చేయండి. మీ పాదాలపై ఈ ప్యాక్ అప్లై చేసి.. 30 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత మీ చేతితో సున్నితంగా స్క్రబ్ చేసి గోరువెచ్చని నీళ్లతో శుభ్రం చేయండి. ఆ తర్వతా మాయిశ్చరైజర్ అప్లై చేయండి. ఇలా వారానికి రెండు సార్లు ఇలా చేస్తే.. కాళ్లపై టాన్ తొలగి ప్రకాశవంతంగా మారతాయి.
బంగాళదుంప, నిమ్మరసం..

బ్లాక్‌హెడ్స్, నల్లటి మచ్చలకు చికిత్స చేయడంలో బంగాళదుంపు ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. బంగాళదుంపలో కాటెకోలేస్ అనే ఎంజైమ్ ఉంటుంది ఇది నల్లమచ్చలను దూరం చేస్తుంది. ఇది నల్లగా మారిన పాదాలకు చక్కని ఛాయను అందిస్తుంది. నిమ్మరసంలో విటమిన్ సి అధికంగా ఉంటుంది.. నిస్తేజంగా, నల్లగా మారిన పాదాల డెడ్ స్కిన్ సెల్స్‌ను తొలగించడానికి న్యాచురల్ అస్ట్రింజెంట్‌గా పనిచేస్తుంది. ఒక బంగాళాదుంప పేస్ట్, 1 నిమ్మకాయ రసాన్ని మిక్స్ చేస్తి పేస్ట్ చేయండి. దీన్ని పాదాలకు అప్లై చేసి.. 20- 30 నిమిషాలు ఆరనిచ్చి, చల్లటి నీటితో శుభ్రం చేసుకోండి. ఇలా వారం పాటు చేస్తే.. పాదలపై టాన్ తొలగి.. కాంతివంతంగా మారతాయి.

కాఫీ, కొబ్బరి నూనె..
కాఫీ పొడి చర్మానికి మంచి స్క్రబ్‌గా పనిచేస్తుంది. ఇది చర్మంపై పేరుకున్న డెడ్ సెల్స్‌ను తొలగిస్తుంది. కాఫీలో యాంటీ ఆక్సిడెంట్లు మెండుగా ఉంటాయి. ఇవి చర్మాన్ని కాంతివంతం చేస్తాయి. కొబ్బరి నూనె చర్మాన్ని తేమనందించి, మెరుపు ఇస్తుంది. రెండు టేబుల్ స్పూన్ల కాఫీ పొడిలో, రెండు టేబుల్ స్పూన్ల కొబ్బరి నూనె వేసి పేస్ట్‌లా చేయండి. ఈ మిక్స్‌ను పాదాలకు అప్లై చేసి 10 నుంచి 15 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత చేతివేళ్లతో సున్నితంగా స్క్రబ్ చేయండి. ఆ తర్వాత గోరువెచ్చని నీళ్లతో శుభ్రం చేయండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే పాదాలపై పేరుకున్న టాన్ సులభంగా

చక్కెర, నిమ్మరసం..
నిమ్మరసంలోని సిట్రిక్ యాసిడ్‌కు యాంటీ ఫంగల్, యాంటీ బాక్టీరియల్ గుణాలు మెండుగా ఉంటాయి. ఈ గుణాలు చర్మాన్ని కాంతివంతంగా మారుస్తాయి. చక్కెర ఎక్స్‌ఫోలియేటర్‌గా పనిచేస్తుంది. మూడు టేబుల్ స్పూన్ల చక్కెరలో, 1 స్పూన్ నిమ్మరసం వేసి మిక్స్ చేయండి. దీన్ని పాదాలకు అప్లై చేయండి. దీన్ని సుమారు 5 నుంచి 7 నిమిషాల పాటు వృత్తాకారంలో స్క్రబ్ చేయండి. ఆ తర్వాత 10 నిమిషాల పాటు ఆరనిచ్చి.. నీటితో శుభ్రం చేయండి. ఆ తర్వాత మాయిశ్చరైజర్ అప్లై చేయండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. కాళ్లు ప్రకాశవంతంగా మెరుస్తాయి.

## ఈ కూరగాయలు తింటే గ్యాస్ సమస్యలు వస్తాయి..



కడుపు ఉబ్బరం.. ఇది చాలా మందిని వేధించే సమస్య. ఆహారం తిన్న తర్వాత ఈ సమస్య వస్తుంటుంది. ఇది చాలా ఇబ్బందిగా ఉంటుంది. ఎంతలా అంటే ఊపిరి పీల్చుకోవడం కూడా కష్టంగా ఉంటుంది. ఛాతీపై బరువుగా ఉంటుంది. ముఖ్యంగా కొన్ని ఫుడ్స్ తీసుకున్న తర్వాత కడుపులో గ్యాస్ ఫామ్ అవుతుంది. అవేంటో తెలుసుకోవాలి. ఈ సమస్యని పోగొట్టేందుకు మెడిసిన్ అవసరం.

న్యూట్రిషనిస్టుల ప్రకారం..
న్యూట్రిషనిస్ట్ లవనీత్ బాత్రా ప్రకారం, ఉల్లిపాయ, వెల్లుల్లి, క్యాబేజీ తింటే వెంటనే గ్యాస్ వస్తుంది. జీర్ణశక్తి బలహీనంగా ఉన్నవారికి ఈ సమస్య ఎక్కువగా ఉంటుంది. గ్యాస్ సమస్య నుండి బయటపడేందుకు ఓ రెసిపీ ఉంది. కానీ, ఏయే ఫుడ్స్ గ్యాస్‌ని ఉత్పత్తి చేస్తాయని తెలుసుకోవడం చాలా ముఖ్యం.

న్యూట్రిషనిస్టుల చెబుతున్నదేంటంటే..
ఉల్లిపాయ వెల్లుల్లి

ఉల్లిపాయ, వెల్లుల్లిలో ఎక్కువ మొత్తంలో ఫ్రక్టాన్లు ఉంటాయి. ఈ మూలకాల్లో కరిగే ఫైబర్స్ ఉంటాయి. ఇవి కడుపులో తీవ్రమైన వాయువుని సృష్టిస్తాయి.

బ్రకోలీ..
క్యాబేజి, బ్రోకలీ, కాలే వంటి కూరగాయల్లో రాఫినోస్ ఉంటుంది. దీనిని బాడీ తేలిగ్గా జీర్ణించుకోలేదు. ఈ కారణంగా ఉబ్బరం ఏర్పడుతుంది. కాబట్టి, వీటిని తినేటప్పుడు కొన్ని చిట్కాలు పాటించాలి.
బీన్స్..

పప్పుధాన్యాలు ఆరోగ్యానికి మంచిది. అయితే, బీన్స్‌లో హై ఫైబర్, ఒలిగోశాకరైడ్స్ ఉంటాయి. కాబట్టి, వీటిని తిన్నప్పుడు ఉబ్బరంగా ఉంటుంది. ఇందులో బాడీలో విచ్ఛిన్నం కానీ చక్కెర పదార్థాలు ఉంటాయి.

పచ్చికూరగాయలు..
చాలా మంది పచ్చి కూరగాయలతో సలాడ్ చేసుకుని తింటారు. వీటిని తినడం వల్ల జీర్ణ సమస్యలు ఎదురవుతాయి. అందుకే వీటిని తిన్నప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఏం తినాలి. ఏవి తినకూడదో తెలుసుకోవాలి.
కూల్ డ్రింక్స్
నిజానికి చాలా మంది కడుపు ఉబ్బరంగా ఉన్నప్పుడు కూల్ డ్రింక్స్ తాగుతారు. దీని వల్ల గ్యాస్ తగ్గిపోతుందని అనుకుంటారు. కానీ, ఇందులో కార్బన్ డై ఆక్సైడ్ ఉంటుంది. ఇది కడుపులోకి ప్రవేశించినప్పుడు గ్యాస్ట్రిక్ నొప్పికి కారణమవుతుంది. రెగ్యులర్‌గా తీసుకుంటే ఉబ్బరం, త్రేన్పుల సమస్యలు ఎక్కువగా ఉంటాయి.

ఆయుర్వేద ట్రీట్‌మెంట్..
ఆహారం తీసుకున్నాక 30 నిమిషాల తర్వాత సెలెరీ, సోంపు, జీలకర్ర కషాయాలు తీసుకుండి. ఉదయాన్నే ఖాళీ కడుపుతో ధనియాల కషాయం తీసుకోవడం మంచిది.
ఉప్పుని తగ్గించండి.
నెమ్మదిగా, బాగా నమిలి తినండి
పుష్కలంగా నీరు తాగాలి.

## ఈ 5 పాటిస్తే బరువు తగ్గడం ఖాయం..

బరువు తగ్గాలనకుకోవడం ఈజీనే. కానీ, బరువ పెరగకుండా ఫుడ్ క్రేవింగ్స్‌ని కంట్రోల్ చేసుకోవడం కష్టం. దీనికోసం కొన్ని పాటించాలి. అవేంటి.. వాటిని వాడడం వల్ల కలిగే లాబాలు ఏంటి.. దీంతో బరువు తగ్గుతారా తెలుసుకోండి.

### బెస్ట్ ప్లాన్..

బరువు తగ్గడానికి ముందుగా ఏం తినాలి.. ఏం తినకూడదు. ఏ వర్కౌట్స్ చేయాలి. ఎలా చేయాలి. అనేది ఆలోచించాలి. ఆ విధంగానే బరువు తగ్గాలి. వీటిలో మీరు ఎంత బరువు తగ్గాలనుకుంటున్నారనేది నిర్ణయించుకోవాలి. ఆ విధంగానే దానికి కట్టుబడి ఉండాలి.

### హెల్దీ డైట్..

అదే విధంగా, మంచి హెల్దీ ఫుడ్ తీసుకోవాలి. కార్బోహైడ్రేట్స్ బదులు హెల్దీ ఫుడ్స్ తీసుకోవాలి. తృణధాన్యాలు తీసుకోవాలి. చికెన్ చేపలు, బీన్స్, శనగల వంటివి తీసుకోవాలి. దీని వల్ల త్వరగా బరువు తగ్గుతారు.

### ఇష్టమైన వర్కౌట్..

మీరు వర్కౌట్ కూడా ఎంచుకోవచ్చు. ఇవన్నీ ఎనర్జిటిక్‌గా ఉండాలి. మీకు వీలున్న టైమ్‌లో నచ్చిన ఎక్సర్‌సైజ్ చేయొచ్చు. అందులో డ్యాన్స్‌లు కూడా ఉండొచ్చు. ఏవైన సరే మీకిష్టమైన వర్కౌట్స్ చేయొచ్చు. ఇందులో మీరు ప్రయోగాలు కూడా చేయొచ్చు.

### మంచి పార్టనర్..

మీరు బరువు తగ్గాలనుకున్నప్పుడు మీ చుట్టూ ఉన్న పరిస్థితులు వాటికి బ్రేక్ చేస్తాయి. అందులో ఫ్రెండ్స్‌తో బయటికి వెళ్ళడం లాంటివి కూడా ఉన్నాయి. అలాంటి సమస్యలు రాకుండా ఉండాలంటే.. మీరు మీలానే బరువు తగ్గాలనుకునేవారితో ఉంటే బరువు తగ్గడం ఈజీ అవుతుంది.

### మంచి నిద్ర

హెల్దీగా బరువు తగ్గడానికి మంచి మార్గాలు కూడా ఉన్నాయి. ఇందుకోసం ఒత్తిడిని దూరం చేసి కంటి నిండా నిద్ర ఉండేలా చూసుకోండి. దీని వల్ల త్వరగా బరువు తగ్గుతారు.

గమనిక: ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.





AP 4PG 02 11 2024 MONDAY qxp_Layout 1 02-12-2024 12:39 AM Page 4



# బ్లాక్ అండ్ వైట్ కాంబినేషన్‌లో ఇస్మార్ట్ పోరి సెగలు.. అక్కడ ముడి విప్పిందో అంతే!



తెలుగు సినీ పరిశ్రమలో కన్నడ భామల హవా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. అనుష్క శెట్టి, రష్మిక మందన్న, అషికా రంగనాథ్, శ్రీలీల, ప్రియాంక మోహన్ తదితరులు టాలీవుడ్‌ను ఏలుతున్నారు. ఈ కోవలోకే వస్తారు నభా నటేష్. చూడచక్కని అందం, మెస్మరైజింగ్ లుక్‌తో తెలుగు ప్రక్షకులకు బాగా దగ్గరయ్యారు నభా. అయితే ఏమైందో ఏమో కానీ ఈ ముద్దుగుమ్మ తెలుగు సినిమాలలో కనిపించడం లేదు

11 డిసెంబర్ 1995న కర్ణాటకలోని ప్రముఖ ఆధ్యాత్మిక పట్టణం శృంగేరిలో జన్మించారు నభా నటేష్. ఉడిపిలోని ఎన్ఎంఏఎం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో బీటెక్ పూర్తి చేశారు. విద్యాభ్యాసం పూర్తి చేసిన తర్వాత మోడలింగ్ వైపు వచ్చిన నభా.. భరత నాట్యం, వెస్ట్రన్ డ్యాన్స్‌లలో ప్రావీణ్యం సంపాదించారు. ప్రకాష్ బెలావడి అనే జాతీయ అవార్డ్ అందుకున్న దర్శకుడు ఈమె కెరీర్‌ను మలుపు తిప్పి సినీ జీవితం వైపు బలమైన అడుగులు వేయించారు.

19 ఏళ్ల వయసులో కన్నడ అగ్ర కథానాయకుడు శివ రాజ్ కుమార్ హీరోగా వచ్చిన వజ్రకాయలో హీరోయిన్‌గా నటించే అవకాశాన్ని అందుకున్నారు నభా నటేష్. ఈ సినిమా ఏకంగా 100 రోజులు ప్రదర్శింపబడటంతో పాటు వసూళ్ల వర్షం కురవడంతో తొలి చిత్రంతోనే నభా నటేష్ లక్కీ హ్యాండ్ అనిపించుకున్నారు. తర్వాత సాహెబాలో నటించిన నభా నటేష్ .. 2018లో సుధీర్ బాబు హీరోగా వచ్చిన నన్ను దోచుకుందువటే మూవీ ద్వారా తెలుగు వారిని పలకరించారు.

తన క్యూట్ లుక్స్, నటనతో టాలీవుడ్ డేరింగ్ అండ్ డాషింగ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ కళ్లలో పడిన నభా నటేష్ .. ఆయన దర్శకత్వంలో రామ్ పోతినేని హీరోగా తెరకెక్కిన ఇస్మార్ట్ శంకర్‌లో ఛాన్స్ అందుకున్నారు. ఇందులో నటన, డ్యాన్స్, డైలాగ్‌లలో ఇరగదీసిన నభా నటేష్ ఇస్మార్ట్ పోరి అనిపించుకున్నారు. రాబోయే రోజుల్లో ఈ ముద్దుగుమ్మ దున్నేస్తారని అంతా అనుకున్నారు. ఆ తర్వాత నభా నటేష్ చేసిన డిస్కో రాజా, సోలో బ్రతుకే సో బెటర్, అల్లుడు అదుర్స్, మ్యాస్ట్రో, డార్లింగ్ వంటి చిత్రాలు ఫ్లాప్ అయ్యాయి.

ఫ్లాప్స్ వచ్చినా హీరోయిన్లు ఎక్కడో ఒక చోట కనిపిస్తారు. కానీ దాదాపు ఏడాది పాటు నభా నటేష్ కనిపించకపోవడంతో ఆమెకు ఏమైందా అని అభిమానులు షాక్ అయ్యారు. తనకు యాక్సిడెంట్ జరిగిందని.. ప్రమాదంలో తీవ్ర గాయాలు కావడంతో కొన్ని సర్జరీలు కూడా చేయాల్సి వచ్చిందని స్వయంగా నభా నటేష్ సోషల్ మీడియా ద్వారా చెప్పడంతో అభిమానులు దిగ్భ్రాంతికి గురయ్యారు. ప్రమాదం కారణంగా శారీరకంగా, మానసికంగా ఎంతో బాధను అనుభవించానని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రస్తుతం నిఖిల్ హీరోగా నటిస్తున్న స్వయంభూలో హీరోయిన్‌గా నటిస్తున్న నభా నటేష్ ఈ సినిమాపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా ఉండే ఆమె తరచుగా తన వ్యక్తిగత వివరాలు, సినిమాల డిటెయిల్స్‌ను అప్‌డేట్ చేస్తుంటారు. తాజాగా బ్లాక్ అండ్ వైట్ కాంబినేషన్ డ్రెస్‌లో డీప్ నెక్ అందాలను చూపిస్తూ ఆమె చేసిన ఫోటో షూట్ కుర్రాళ్లకు సెగలు రేపుతోంది. ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇంకేందుకు ఆలస్యం మీరూ ఓ లుక్కేయండి.




# అక్కినేని కోడలా మజాకా.. నేషనల్ లో కాదు.. ఇంటర్నేషనల్ లెవెల్ లో..!



శోభితా ధూళిపాళ్ల.. ఈ అమ్మడు పేరు తెలియని సిని ప్రియులుండరు. ఒకప్పుడు నటిగా, తెలుగు అమ్మాయిగా ఇండస్ట్రీలో అడుగుపెట్టింది. ఇటీవల అక్కినేని నాగ చైతన్యతో ఎంగేజ్ మెంట్ చేసుకుని అక్కినేని కోడలిగా పరిచయమయ్యింది. ఈ ఎంగేజ్ మెంట్ తరువాత శోభితా మోస్ట్ పాపులర్ సెలబ్రిటీగా గుర్తింపు తెచ్చుకుంది. దీంతో ఈ అమ్మడుపై మరింత ఫోకస్ పెరిగింది. ప్రస్తుతం ఈ బ్యూటీ ఓ ప్రతిష్టాత్మక అవార్డుకు నామినేట్ అయింది. స్టేట్ లెవల్, నేషనల్ లెవల్ ఫిల్మీ అవార్స్ కో కాదు. ఇంటర్నేషనల్ అవార్డుకు నామినేట్ అయింది. ఇంతకీ అక్కినేని కోడలు ఏ అవార్డుకు నామినేట్ అయ్యిందంటే?

బాలీవుడ్ మూవీతో ఫేమస్ అయినా శోభిత వాస్తవానికి తెలుగు అమ్మాయే. కాలేజ్ డేస్ లోనే మోడలింగ్ లోకి అడుగుపెట్టింది శోభిత. ఇండియాలో ప్రముఖ మోడల్స్ శోభిత పేరు తెచ్చుకుంది. శోభిత బ్యూటీ కంటెస్ట్ ల్లో పాల్గొని పలు టైటిట్ లను సొంతం చేసుకుంది. ఆ తరువాత నటనపై ఆసక్తితో ఇండస్ట్రీలో అడుగుపెట్టింది శోభిత. తొలిసారి విక్కీ విశాల్ హీరోగా అనురాగ్ కశ్యప్ దర్శకత్వంలో రూపొందిన 'రామన్ రాఘవ్ 2.0' మూవీలో నటించింది. ఆ తర్వాత 'చెఫ్','కళాకంది'అనే హిందీ చిత్రాల్లో తన నటనతో మెప్పించింది. తరువాత అడివి శేష్ హీరోగా నటించిన 'గూఢచారి'తో టాలీవుడ్ అడుగుపెట్టింది శోభితా. మేడ్ ఇన్ హెవెన్, ది నైట్ మేనేజర్, మేజర్ మూవీస్ తో తెగ పాపులారిటీ సంపాదించుకుంది.

ఇదెలా ఉంటే.. శోభిత దూళిపాళ్ల.. ప్రపంచంలోనే ప్రతిష్టాత్మక ఎమ్మీ అవార్డుల నామినేషన్స్ లో నిలిచింది. ఈ ఏదాడి ఎమ్మీ అవార్డులను ఇంటర్నేషనల్ అకాడమీ ఆఫ్ టెలివిజన్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ అందజేస్తుంది. 52వ అంతర్జాతీయ ఎమ్మీ అవార్డుల ఈవెంట్ యూఎస్‌లోని న్యూయార్క్‌లో నిర్వహిస్తున్నారు. ఈ ఈవెంట్ కు ఇండియన్ కమెడియన్, నటుడు వీర్ దాస్ తొలిసారి వ్యాఖ్యతగా వ్యవహరించనున్నారు. 14 విభాగాల్లో అందజేసే ఈ అవార్డు కోసం ఈ ఏడాది 21 దేశాల నుంచి 56 మంది నామినేషన్స్‌లో ఉన్నారు.

అనిల్ కపూర్, ఆదిత్య రాయ్ కపూర్, శోభితా ధూళిపాళ్ల నటించిన వెబ్ సిరీస్ 'ది నైట్ మేనేజర్' .. ఎమ్మీ అవార్డ్స్ 2024 లో బెస్ట్ డ్రామా సిరీస్ విభాగంలోనామినేట్ అయ్యింది. ఈ సిరీస్ లెస్ గౌట్టెస్ డి డైయు (డ్రాప్స్ ఆఫ్ గాడ్) (ఫ్రాన్స్), ది న్యూస్ రీడర్ – సీజన్ 2 (ఆస్ట్రేలియా), ఐయోసి ఎల్ ఎస్పియా అర్రెపెంటిడో – సీజన్ 2 (అర్జెంటీనా)లు ఈ అవార్డు కోసం పోటీపడుతున్నాయి. మరోవైపు.. 14 కేటగిరిలలో భారత్ నుంచి ఎన్నికైన.. మొదటి సిరీస్ గా రికార్డ్ సృష్టించింది. దీంతో చిత్ర బృందం సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్ గా మారింది. మరి ఈ డ్రామా సిరీస్ కు అవార్డు దక్కుతుందో లేదో చూడాలి.

# 'కిస్సిక్' రెమ్యునరేషన్ .. అన్ని కాంట్రవర్సీలకు ఇచ్చిపడేసిన శ్రీలీల



భారతీయ చిత్ర పరిశ్రమలో స్పెషల్ సాంగ్స్ కి ఒక సెపరేట్ లీగ్ ఉంటుంది అని చెప్పాలి. పలు సినిమాలకి హైప్ ని ఇచ్చేది కూడా దాదాపు పాటలే అని చెప్పడంలో కూడా ఎలాంటి సందేహం లేదు. ఇపుడు వస్తున్న పలు భారీ చిత్రాల్లో దాదాపు ఐటెం సాంగ్ లేకుండా ఆ మూవీ పూర్తి కావడం లేదు. అలా ఇపుడు మొత్తం పాన్ ఇండియా ఆడియెన్స్ ఓ రేంజ్ లో ఎదురు చూస్తున్న సినిమా ఏదన్నా ఉంది అంటే అది ఖచ్చితంగా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ సెన్సేషనల్ సీక్వెల్ చిత్రం పుష్ప 2 అని చెప్పొచ్చు.

దర్శకుడు సుకుమార్ తెరకెక్కించిన ఈ సినిమా కోసం టాలీవుడ్‌తో పాటు యావత్ భారతదేశం ఉత్కంఠగా ఎదురుచూస్తోంది. అల్లు అర్జున్, సుకుమార్, దేవిశ్రీ ప్రసాద్ కాంబినేషన్ అంటే అదిరిపోయే సాంగ్స్‌కి పెట్టింది పేరు. ఇక సుకుమార్ అంటే ఐటెం సాంగ్స్ స్పెషలిస్ట్ . ఓ రకంగా అల్లు అర్జున్ ని పాన్ ఇండియా ఆడియెన్స్ కి రీచ్ అయ్యేలా చేసింది ఈ పాటలే అని చెప్పాలి. ఇలా పుష్ప 1 లో ఊ అంటావా సాంగ్ పాన్ ఇండియా సినిమాని షేక్ చేస్తే ఇపుడు పార్ట్ 2 కి కిస్సిక్ అనే సాంగ్ భారీ హైప్ క్రియేట్ చేస్తోంది.

ఈ సాంగ్ లో టాలీవుడ్ యంగ్ బ్యూటీ శ్రీలీల మెరిసింది. కిస్సిక్ సాంగ్ కోసం శ్రీలీల కంటే ముందు చాలా మంది హిందీ హీరోయిన్స్ పేర్లు తెరపైకి వచ్చాయి. కానీ ఫైనల్ గా మేకర్స్ మాత్రం శ్రీలీల దగ్గర ఆగారు. బాలీవుడ్ బ్యూటీలను కూడా పక్కనపెట్టి శ్రీలీలనే ఈ ఆఫర్ వరించడం వెనుక రీజన్ ఏంటని సినీ వర్గాలు చర్చించుకున్నాయి. ఇందులో తేలింది ఏంటంటే ఆమె చాలా తక్కువ రెమ్యునరేషన్ తీసుకోవడమేనట. బాలీవుడ్ స్టార్ హీరోయిన్లు జాన్వీ కపూర్, శ్రద్ధా కపూర్ లు 3 కోట్లు, 4 కోట్లు అడిగితే శ్రీలీలా మాత్రం కేవలం 1 కోటికే ఐటెం సాంగ్ చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసిందని సినీ వర్గాల్లో చర్చ నడుస్తోంది.

పైగా శ్రీలీల ఇన్నేళ్ల కెరీర్ లో మొదటిసారి ఐటెం సాంగ్ ని కూడా ఒప్పుకోవడం అది కూడా అల్లు అర్జున్ వంటి స్టార్ హీరో పక్కన కావడంతో సినిమాకు బూస్ట్ వచ్చింది. ఇపుడు ఈ రెండు అంశాలపై కూడా శ్రీలీల క్లారిటీ ఇచ్చింది. శ్రీలీల ఈ సాంగ్ కోసం ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా రెమ్యునరేషన్ తీసుకోలేదట. ప్రస్తుతానికి జీరో రెమ్యునరేషన్ తోనే సాంగ్ ని చేసింది అని తెలిపోయింది. ఇక దీనితో పాటుగా అసలు ఐటెం సాంగ్ ఎందుకు ఓకే చేసిందో కూడా రివీల్ చేసింది.

తనకి చాలా ఐటెం సాంగ్స్ చేయమని ఆఫర్స్ వచ్చాయని.. కానీ అవన్నీ రిజెక్ట్ చేసి పుష్పకి మాత్రమే ఓకే చేశాను అని శ్రీలీల చెప్పింది. ఇదెందుకు అంటే పుష్ప 2 సాంగ్ మాత్రం తనకి మామూలు సాంగ్ లా అనిపించలేదట. అందుకే ఈ సాంగ్‌కి వెంటనే ఓకే చేశాను అని శ్రీలీల చెప్పుకొచ్చింది. ఈ లెక్కన కిస్సిక్ సాంగ్ మాత్రం శ్రీలీలని గట్టిగానే ఎగ్జైట్ చేసింది అని చెప్పాలి. కానీ తనకి మాత్రం సమంతకి వచ్చిన రేంజ్ మార్కులు ఇంకా పడలేదు. మరి చూడాలి ఫుల్ సాంగ్ వచ్చాక ఎలా ఉంటుంది అని అనేది.

# దేవకీ నందన వాసుదేవ రివ్యూ అండ్ రేటింగ్

ఈ కథ పురాణాల నుంచి కొన్ని పాత్రలను, థీమ్ ని ఆధారంగా చేసుకొని సెటప్ చేయబడింది. కంసరాజు(దేవదత్త నాగ్) మహా క్రూరుడు తనకి ఎవరు ఎదురెళ్ళినా, వెళ్లాలనే ఆలోచన వచ్చినా కూడా వారికి చివరికి మిగిలేది మరణమే. అలాంటి వాడికి ఓ రోజు కాశీలో మరణగండం అది కూడా అతని సొంత చెల్లెలు మూడో సంతానం వల్ల కలిగే బిడ్డ మూలాన జరుగుతుంది అని చెబుతాడు. అంతే దీనితో కోపంతో ముందు తన చెల్లెలి భర్తని క్రూరంగా చంపేస్తాడు.

దీనితో తన చెల్లెలి భర్తకి తమ్ముడు.. కంసరాజుపై పెట్టిన పోలీసు కేసుతో 21 ఏళ్ళు తాను జైల్లో ఉండాల్సి వస్తుంది. ఈ 21 ఏళ్ల గ్యాప్ లో తనని చంపే మూడో సంతానం పుడుతుందా? అది ఏ రూపంలో ఉంటుంది. ఈ సమయంలో సత్య (మానస వారణాసి) ఎవరు? తనతో కృష్ణ(అశోక్ గల్లా) ప్రేమలో ఎలా పడతాడు? జైల్లో నుంచి బయటకి వచ్చిన కంసరాజుకి కృష్ణ దగ్గరవుతాడు. కంసరాజుకి కృష్ణకి ఏమన్నా సంబంధం ఉంటుందా? కంసరాజు చెల్లెలు దాచిన రహస్యం ఏంటి? చివరికి కంసరాజు మరణిస్తాడా లేదా? అనేవి సినిమాలో అసలు కథ.

ఇటీవల టాలీవుడ్ సహా సౌత్ నుంచి వస్తున్న మైథలాజి టచ్ ఉన్న చిత్రాలకి ఎలాంటి ఆదరణ దక్కుతుందో చూస్తున్నాం. ఈ దేవకీ నందన వాసుదేవ కూడా ఇదే కోణంలో అది కూడా సెన్సేషనల్ హిట్ హను మాన్ ని అందించిన దర్శకుడు ప్రశాంత్ వర్మ ఇచ్చిన కథతో వచ్చింది. అయితే ఇది మాత్రం ఆ మిగతా సినిమాల తరహాలో ఆకట్టుకోవడంలో విఫలం అయ్యిందని చెప్పడంలో సందేహం లేదు.

ట్రైలర్ లో చూపినట్టుగా ఓ ఇంట్రెస్టింగ్ స్టార్ సినిమాలో కూడా మొదలవుతుంది. దీనితో ఆడియెన్స్ లోనూ చూడాలన్న ఆసక్తి కూడా పెరుగుతుంది. కానీ మెల్లగా సినిమాలో ప్రొసీడింగ్స్ చూస్తూ ఉంటే మాత్రం నీరసం రాక మానదు. సినిమాలో నడుస్తున్న కథనం కారణంగా కొన్ని సీన్స్ ఓవర్ డ్రమాటిక్ గా చాలా అవుట్ డేటెడ్ గా కనిపిస్తాయి. వీటితో సినిమా చూస్తున్నంతసేపు పరమ బోరింగ్ ఫ్లిక్ చూస్తున్న అనుభూతి కలుగక మానదు. అయితే ఈ తరహా సినిమాలో మరీ అన్నీ బోరింగ్ ఎలిమెంట్సేనా అంటే కొన్ని ట్విస్ట్ లు మాత్రం బాగున్నాయి. ముఖ్యంగా ఇంటర్వెల్ బ్లాక్ అండ్ క్లైమాక్స్ బ్లాక్ బాగా అనిపిస్తాయి.

సినిమాలో నటీనటుల ఎంపిక, కొందరి ఓవర్ యాక్షన్ లు అయితే అసలేం సినిమా తీశారు అనిపిస్తుంది. యువ హీరోలు మాస్ ఇమేజ్ కోసం తమకి మించిన రోల్స్ చేసినట్టుగా కూడా అశోక్ గల్లా పాత్ర చూస్తే అనిపిస్తుంది. సినిమాలో ఓవర్ డైలాగులు అనవసరం అనిపిస్తాయి. లైన్ లో మాత్రమే పస ఉంది కానీ కథనం నడిపిన తీరు మాత్రం దారుణంగా అనిపిస్తుంది. దర్శకుడు ఈ విషయంలో మరిన్ని జాగ్రత్తలు వహించాల్సింది. ఇంకా సినిమాలో లవ్ ట్రాక్ అలాగే ఎమోషన్స్ కూడా అసలు వర్కౌట్ కావు. ఒక మూస ధోరణిలో పాత చింతకాయ పచ్చడి సినిమా చూస్తున్న భావన ఈ సినిమా చూస్తున్నంతసేపు ఆడియెన్స్ మైండ్ లో రన్ అవుతుంది.

నటీనటుల విషయానికి వస్తే.. 'హీరో' అనే సినిమాలో డీసెంట్ ఎంట్రీ ఇచ్చిన అశోక్ గల్లా అందులో మంచి స్క్రీన్ ప్రెజెన్స్ తో కనిపించాడు. ఈ సినిమాలో పూర్తిగా మాస్ హీరో అయ్యిపోవాలి అని చేసే ప్రయత్నం మాత్రం సరిగ్గా సాగలేదు. తన లుక్స్ వరకు బాగున్నాయి. కానీ తనపై ఫైట్ సీన్స్ లాంటివి చాలా ఓవర్ గా అనిపిస్తాయి. ఓ పెద్ద బల్క్ బాడీ ఉన్న హీరోలు చేయాల్సిన ఫైట్స్ ని తనతో చేయించినట్టు అనిపిస్తుంది.

హీరోయిన్ మానస వారణాసి తన రోల్ లో హోమ్లీ లుక్స్ లో కనిపిస్తుంది. తన నటన పర్వాలేదు కానీ ఇంకా ఇంప్రూవ్ కావాల్సి ఉంది. ఇక వీరితో పాటుగా ఆదిపురుష్ సినిమాలో హనుమంతుని రోల్ చేసిన బాలీవుడ్ నటుడు



దేవదత్త నాగే మాత్రం విలన్ గా అదరగొడతారు. ఆదిపురుష్ లో ఎంతో సౌమ్యంగా, గంభీరంగా కనిపించిన తాను ఈ సినిమాలో విలన్ గా అత్యంత క్రూరంగా విలనిజాన్ని ఉట్టి పడేలా చూపించారు. తనకి ఈ తరహా విలన్ రోల్స్ పడితే ఇంకా బాగుంటుంది ఏమో. ఇక వీరు మినహా ఝాన్సీ, దేవయాని తమ పాత్రల్లో బాగానే చేశారు. గెటప్ శ్రీను, శత్రులు నవ్విస్తారు.

సాంకేతిక వర్గానికి వస్తే .. మైథలాజికల్ టచ్ ఉన్న సినిమాలకి ఎలానో ఖర్చు ఉంటుంది. కాగా ఈ చిత్రానికి కూడా మేకర్స్ పెట్టిన ఖర్చు విజువల్స్ లో కనిపిస్తుంది. అయితే కొన్ని సీన్స్ లో వి ఎఫ్ ఎక్స్ ఇంకా నాచురల్ గా ఉండాల్సింది. అలాగే సినిమాటోగ్రఫీలో ఒక మాస్ చిత్రానికి కావాల్సిన విజువల్స్ ని అందించారు. భీమ్స్ సంగీతం పర్వాలేదు ఇంకొంచెం బెటర్ గా ఉండాల్సింది. ఎడిటింగ్ వర్క్ లో చెప్పడానికి ఏమి లేదు. చాలా వరకు పనికిరాని బోరింగ్ సన్నివేశాలే ఉన్నాయి . సో తాను ఎన్ని కటింగులు వేసినా ఈ సినిమాని కాపాడడం కొంచెం కష్టమే. సోమినేని రామకృష్ణ నిర్మాణం వహించారు. తన ఖర్చు సినిమాలో కనిపిస్తుంది కానీ ఆ ఖర్చుకి సరైన ఫలితాన్ని అందుకోవడంలో మిస్ ఫైర్ అయ్యింది.

ఇక ఫైనల్ గా చెప్పొచ్చేది ఏంటంటే.. రెండో సినిమాకే మాస్ ఇమేజ్ తెచ్చుకోవాలని చాలా మందికి ఉండొచ్చు. కానీ ఆ మాస్ ని వెతుక్కుంటూ వెళ్లే ప్రయాణంలో అశోక్ గల్లా నటుడుగా పర్వాలేదు కానీ ఇంకా కష్టపడాల్సి ఉంది. సినిమా థీమ్ ఒకే అనిపిస్తుంది. అలాగే కొన్ని ట్విస్ట్ లు ఇంటర్వెల్ బ్లాక్, క్లైమాక్స్ మైథలాజి టచ్ కొంచెం బాగా అనిపిస్తాయి. కానీ సినిమా తెరకెక్కించే విధానంలో అస్సలు పస లేదు. చాలా బోరింగ్ ట్రీట్మెంట్ తో ఒక అవుట్ డేటెడ్ సినిమా చూస్తున్న ఫీలింగ్ ని ఈ "దేవకీ నందన వాసుదేవ" మిగులుస్తుంది. సో ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులకి అంత రుచించదు.

PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com